
# నేడు స్టేషన్ ఘన్‌పూర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

# నవభూమి వరంగల్

అనుబంధం

16 మార్చి ,2025 ఆదివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


**జనగామ-నవభూమి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఆదివారం రానున్నారు. నియోజకవర్గంలో రూ. 800 కోట్లతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 50 వేల మందితో శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ శ్రేణులు కూడా ఏర్పాట్లను పరిశీలిస్తున్నాయి. సీఎం సభ కోసం జనాన్ని తరలించేందుకు అధికారులు 260 ఆర్టీసీ బస్సులను సిద్ధం చేశారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేస్తున్నారు. సభకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు సీఎం రేవంత్ చేరుకుంటారు.వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను, ఇందిరా మహిళా శక్తి బస్సులను సందర్శిస్తారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.45.5 కోట్లతో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.5.5 కోట్లతో నూతన డిగ్రీ కాలేజీకి శంకుస్థాపన చేస్తారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు, రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

వీటితో పాటు రూ.245.25 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీని ప్రారంభిస్తారు. అనంతరం 3.10 గంటలకు శివునిపల్లి హెలీప్యాడ్ నుంచి బేగంపేటకు తిరుగు ప్రయాణమవుతారు.



## పెట్రోల్ పోసుకుని ఓ కుటుంబం

# ఆత్మహత్యాయత్నం

**వరంగల్-నవభూమిబ్యూరో:** బ్యాంకు వారి వేధింపులు తాళలేక కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. వరంగల్ నగరానికి చెందిన చిలుకూరి బ్రదర్స్.. “చిలుకూరి బ్రదర్స్ క్లాత్ స్టోర్ “(%జష్ట్రఅశ్రీబనిబతీఱ పేరిట దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే వ్యాపార, కుటుంబ అవసరాల నిమిత్తం ఓ బ్యాంకు నుంచి అప్పుగా కొంత నగదు తీసుకున్నారు. వ్యాపారం నష్టాల్లో కూరుకుపోవడంతో బ్యాంకుకు వాయిదాలు చెల్లించడం ఇబ్బందిగా మారింది. దీంతో బ్యాంకు ఏజెంట్లు చిలుకూరి బ్రదర్స్ ఇల్లు, దుకాణం వద్దకు వస్తూ వారిని వేధించడం మొదలుపెట్టారు. అందరి ముందే అవమానిస్తూ కించపరిచారు. ప్రతి రోజూ ఇబ్బందులు పెడుతూ వేధించారు ఏజెంట్లు. వారి వేధింపులు తాళలేక సదరు కుటుంబసభ్యులు మొత్తం వరంగల్ చౌరస్తాలో ఆత్మహత్యాయత్నం చేశారు. అంతా కలిసి ఒంటిపై పెట్రోల్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. మంటల్లో కాలిపోతూ ఆర్తనాదాలు చేశారు. అయితే అక్కడ ఉన్న స్థానికులు బాధితులను కాపాడే ప్రయత్నం చేశారు. మంటలు ఆర్పివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అనంతరం 108కి సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు. బాధితులను పరీక్షించిన వైద్యులు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు.




## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్స్‌కి ఎస్పీ అభినందనలు



**మహబూబాబాద్ మార్చి 15,నవభూమి:** హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి పొందిన మహబూబాబాద్ జిల్లా పోలీస్ సిబ్బంది, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.1996 బ్యాచ్‌లో కానిస్టేబుల్స్‌గా నియమితులై పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించిన ఈ సిబ్బంది, ఇటీవల వరంగల్ కమిషనరేట్ నుండి హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి పొంది మహబూబాబాద్ జిల్లాకు రిపోర్ట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ వారిని అభినందించారు. పదోన్నతి అనేది పెరిగిన బాధ్యత అని, మరింత నిబద్ధతతో ప్రజలకు న్యాయబద్ధంగా, మరింత సమర్థంగా సేవలందించాలన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచే విధంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీరో మద్యం దందా నడిపిన అస్సలు నిందితులు ఎక్కడ? ఎక్సైజ్ అధికారులు

### బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్

**మహాముత్తారం మార్చి15 నవభూమి:** మహాముత్తారం మండలంలో కనుకునూర్, సింగంపల్లి, మహాముత్తారం, నర్సింగాపూర్ గ్రామాల్లో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు మొన్న చేసిన విస్తృత తనిఖీలో భాగంగా 5 గురి పై కేస్ నమోదు చేయడం విడ్డురమని మహాముత్తారం మండల బిజెపి అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ అన్నారు. కేవలం 6 బాటిల్స్ కోసం ఇతర రాష్ట్రాలు దాటి సరఫరా చేసే స్థాయి ఆ 5గురికి లేదని, అస్సలు దొంగలను విడిచి పెట్టి అమాయకులు అయినా ఆ 5 గురిని బలి చేయడం సబబు కాదని అన్నారు.5 గురి పై కేసు నమోదు చేస్తా అని చెప్పిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్...ఎందుకు మీడియా ముందు వారి పేర్లను బహిరంగంగా ప్రకంటిచటం లేదని వారు ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆ నిందితుల పేర్లు కచ్చితంగా మీడియముందు ప్రకటించాలన్నారు. జీరో మద్యం అక్రమ దందా నడిపిన ప్రధాన నిందితులు వేరే ఉన్నారని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు వారిని ఎందుకు పట్టుకోవడం లేదో తెలియజేయాలన్నారు. ఆ ప్రధాన నిందితులను ఏ ప్రభాలోబలకు ఆశపడి వదిలేశారన్నారు. ఇప్పటికైనా అస్సలు నిందితులను పట్టుకొని, వారికీ శిక్ష పడేలా చేయని యెడల మహాముత్తారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఈ వారం రోజుల లోపల జిల్లా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిక చేసారు.



### ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే

# నియోజక వర్గ అభివృద్దే లక్ష్యం

- ఒక్క ఏడాదిలోనే 800కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు
- ఇంత పెద్దమొత్తంలో నిధులు రాష్ట్రంలోని ఏనియోజకవర్గానికి రాలేదు
- 50వేల మందితో భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- అత్యధికసంఖ్యలో తరలివచ్చి రాష్ట్రముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలకాలి











**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 15** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే నియోజక అభివృద్ధి లక్ష్యమని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య,మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరిలు అన్నారు. (నేడు) ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెయడానికి విచ్చేస్తున్న నేపథ్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే ఏర్పాట్లను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించగా వరంగల్ ఎంపి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నేడు ఆదివారం మధ్యాహ్నం 12:00గంటలకు స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివుని పల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా 50వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు,ఈసభకు నియోజకవర్గ ప్రజలు, మహిళలు, రైతులు,యువకులు,నాయకులు, కార్య కర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.శంకుస్థాపనలను చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయని, వేగవంతంతో వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రారంభమైన పనులను18నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విదంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులను పెట్టిస్తున్నారని కొనియాడారు.ఒక్కఏడాదిలో నియోజకవర్గ అభివృద్ధికి800కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఏనియోజకవర్గానికి నిధులు మంజూరు కాలేదని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు ఇదోక నిదర్శనమన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికి భారీ జనసమీకరణతోకృతజ్ఞతలుతెలపనున్నట్లు వెల్లడించారు.కావున ప్రతీ ఒక్కరూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతి నిధులు,నాయకులు,కార్యకర్తలున్నదితరులు పాల్గొన్నారు.

### 21న నిర్వహించే గౌడ సంఘం ఆధ్వర్యంలో

# ధర్నాను జయప్రదం చేయాలి

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 15** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరును పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న గౌడ సంఘాల ఐక్యవేదికఆద్వర్యంలో తలపెట్టిన ఒక రోజు దీక్షా కార్యక్రమమును విజయవంతం చేయాలని గౌడ సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు శనివారం జిల్లాకేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమము గోపా నాయకులు కన్నా పరశు రాములు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమమునకు నాయకులు పెద్ద యెత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరుతున్నారు.ఈకార్య క్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం వంగ సదానందం గౌడ్, అంబాల ఆంజనేయులు గౌడ్, బాల్నె వెంకట మల్లయ్య గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, మార్క ఉపేందర్ గౌడ్, అంబాల రఘునాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, బైరగోని యాదగిరి గౌడ్, బూడిద నర్సయ్య గౌడ్, గూడేటి రామచందర్ గౌడ్, తండా రమేష్ గౌడ్, అంబాల సంపత్ గౌడ్, బైరి బాలరాజు గౌడ్, బాల్నే వెంకటేష్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, దూడల రాజాసంపత్ గౌడ్, బైరగోని రఘు గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, పగిడిపల్లి రాజు గౌడ్, అంబాల వెంకటేష్ గౌడ్లు పాల్గొన్నారు.



## నిరుద్యోగ బిసి యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

**మహబూబాబాద్ మార్చి 15, నవభూమి :**తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ హైదరాబాద్ ద్వారా నిరుద్యోగ బి.సి. యువతి యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. నరసింహస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట్ హైదరాబాద్ లో ఉచిత హెవీ మోటారు వాహనం, తేలికపాటి మోటారు వాహనం డ్రైవింగ్ శిక్షణ 38 రోజుల పాటు కొనసాగనున్నది. మొత్తం 304 గంటల పాటు శిక్షణ ఇస్తారు. శిక్షణకు హాజరయ్యే వారికి ఉచిత భోజన, వసతి సదుపాయాలు హకీంపేట్ హైదరాబాద్ లోని రవాణా శిక్షణ కేంద్రం ద్వారా కల్పించబడతాయి.ఈ శిక్షణకు అర్హులైన అభ్యర్థుల వయస్సు లైట్ మోటారు వాహనాల కొరకు 18 నుండి 45 సంవత్సరాలు, హెవీ మోటారు వాహనాల కొరకు 20 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీస విద్యార్హత ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతానికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతానికి రూ.2 లక్షలు, 2024-25 సంవత్సరానికి సంబంధించినవి), మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, లైట్ మోటారు వాహనాల అభ్యర్థులు లైటు లెర్నింగ్ లైసెన్స్, హెవీ వాహనాల అభ్యర్థులు హెవీ లెర్నింగ్ లైసెన్స్ జత చేయాలి.ఆసక్తి కలిగిన నిరుద్యోగ బి.సి. యువతి యువకులు దరఖాస్తులను మహబూబాబాద్ జిల్లా బి.సి. అభివృద్ధి కార్యాలయం, ఐడీఓసి భవనం, మొదటి అంతస్తు, గది సంఖ్య ఎఫ్ 17 లో కార్యాలయ పనిదినాల్లో 2025 మార్చి 15 నుండి మార్చి 31 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని తెలియజేశారు.ఈ అవకాశాన్ని బి.సి. యువతితో పాటు ట్రాన్స్‌జెండర్లు కూడా వినియోగించుకోవాలని జిల్లా అధికారి సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,మార్చి 15 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం దామెరకుంట మాజీ ఎంపీటీసీ మారగోని శంకర్ గౌడ్ కుమారుని వివాహం ఇటీవల జరగగా శనివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు మంథని లోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియ జేసాడు.ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్,కాటారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ చింతకానిలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**కాటారం,మార్చి 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని చింతకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం రోజున కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్,మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి,ఏఎంఓ లక్ష్మణ్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజ,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దేవు నాయక్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రకళ,విఓఏ పద్మ, ఉపాధ్యాయులు రాజబాబు,శారద,రవీందర్, జయరాజ్,రాజారాం, హారిక,రమేష్, సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు
# పరీక్షా సామాగ్రి పంపిణీ



**మహబూబాబాద్ టౌన్, మార్చి 15, నవభూమి:** స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో, తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (అమెరికా) సహకారంతో, మహబూబాబాద్ జిల్లా పరిధిలోని జెడ్పీ హై స్కూల్ శనిగపురం, జెడ్పీ హై స్కూల్ అమనగల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి శనిగపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, అమనగల్ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్ఫూర్తి సంస్థను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థుల శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సంస్థ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని పేద విద్యార్థులకు సహకారం అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి మెరుగైన భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎల్లప్పుడూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుందని, మౌలిక సదుపాయాలు, అవసరమైన సాయం అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. పరీక్షలకు చక్కగా సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, ప్రభాకర్, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## చిట్యాల రామచంద్రం దశదినకర్మలో పుష్పాంజలి ఘటించి
# నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి నవభూమి మార్చి 15** జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలో చాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం దశదినకర్మ,సంతాపసభ మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో జరుగగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి శనివారం పాల్గొని చిట్యాల రాంచంద్రం చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ..చిట్యాల రామచంద్రం పాలకుర్తి గ్రామానికి ఎంతో సేవ చేసిన గొప్ప నాయకుడు,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు.వారి నాయకత్వంలో పాలకుర్తి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగింది.ప్రజల మన్ననలను పొందిన నాయకునిగా సేవలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వారికుటుంబ సభ్యులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతిని తెలిలిపారు.నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని,వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరి పై ఉంది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..చిట్యాల రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి తక్కువ సమయంలోనే అత్యంత నమ్మకమైన నాయకుడుగా,తన రాజకీయ జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యమైనది.తన పదవికాలంలో రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారు. ఆయన లేనిలోటును భర్తీ చేయడం అసాధ్యం. కానీ, ఆయన చూపిన మార్గంలో కొనసాగడం ద్వారా, ఆయన ఆశయాలను సాకారం

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



చేయడం ద్వారా నిజమైన గౌరవం అర్పించగలం. ఆయన కుటుంబానికి, మిత్రులకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజా సేవలో ముందుండే నాయకులుగా యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించడం ప్రశంసనీయమని రామచంద్రం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల , కులసంఘాల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని, రామచంద్రం తమ అంజలి అర్పించారు.

## బాలికల ఆత్మ రక్షణకై మార్షల్ ఆర్ట్స్ దోహదం: మాస్టర్ గాదరి హరీష్

**పాలకుర్తి నవభూమి మార్చి 15** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామంలోని జడ్పీఎచ్ఎస్ హైస్కూల్లో బాలికల ఆత్మ రక్షణ కోసం రాణి లక్ష్మీభాయ్ ఆత్మ రక్ష ప్రతిక్షాన్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాలతో జీసీడీఓ గౌస్య బేగం ఆధ్వర్యంలో..న్యూస్టార్ చైనీస్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ గాదరి హరీష్ ఆద్వర్యంలో మూడు నెలలుగా కరాటే సెల్ఫ్ డిఫెన్సు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డీ. అశోక్, ఇంచార్జ బీ.రవికాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డీ. అశోక్, ఇంచార్జ బీ.రవికాంత్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఇచ్చిన ఈ యొక్కఅవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకుని కరాటేతో పాటు చదువుల్లో కూడా ప్రతిభ కనబర్చాలని కోరారు.



# చిట్యాల రామచంద్రం సంతాప సభలో నివాళులర్పించిన సిపిఎం నాయకులు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య



**పాలకుర్తి నవభూమి మార్చి 15:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం గత పది రోజులు క్రితం మరణించగా శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సంతాప సభకు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, హాజరై సిపిఎం పార్టీ నాయకులు రామచంద్రం చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ సర్పంచి గా 20 సంవత్సరాల పాటు రామచంద్రం పాలకుర్తిలో గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని అన్నారు. పాలకుర్తి మండలంలో పార్టీ అభివృద్ధికి , కార్మికుల కర్షకుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు.సర్పంచ్ బాధ్యతతో పాటు పార్టీలో డివిజన్ కమిటీ సభ్యులుగా కూడ పని చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఎదునూరి మదార్, బెల్లి సంపత్, పార్టీ సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు,పార్టీ సభ్యులు నక్క రవి, కౌడ గాని మల్లేష్, యాదనాల చిరంజీవి, మామిడాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయిత వెంకన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి మార్చి 15(నవభూమి):**రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఐత వెంకన్న ఈ రోజు గుండె పోటుతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.మండల పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఐత కుమార్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోని

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

◆ వీడ్కోలు సమావేశంలో తహసిల్దార్ దండు శ్రీనివాస్





**మహాముత్తారం మార్చి15 నవభూమి:** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మహాముత్తారం మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్ అన్నారు. మహాముత్తారం మండలం ములుగుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు అందజేశారు. ఈ వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా సరైన ప్రణాళిక అమలుపరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కలలు కనీ వాటినీ నిజం చేసుకోవాలని కన్నవారి కలలు సాకారం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులుకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 10 జిపిఏ సాధించి జిల్లాకే మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి మాట్లాడుతూ... సరైన ప్రణాళికతో చదివినట్లయితే విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదువే ఆయుధమని ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు అందజేశారు. పదో తరగతి విద్యార్థులు మాట్లాడుతూ.. చిన్ననాటి నుండి ములుగుపల్లి పాఠశాలలో చదువుకున్నామని పాఠశాలను వదిలి వెళ్లాలంటే బాధగా ఉందని అయినా కూడా తప్పక అనుకున్న రంగంలో విజయం సాధించడం కోసం బయలుదేరక తప్పదు అన్నారు. తాము చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెస్తామని తెలిపారు. తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేసిన పలువురు ప్రసంగాలు, విద్యార్థుల డాన్సులు, ఆటలు పాటలు ఏకపాత్రాభినయంతో పాఠశాల వాతావరణమును ఒరేత్తించాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు మరియు పదవ తరగతి విద్యార్థులకు వున్న గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిటిసి రాధ రాజయ్య, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి ,సుంకు చంద్రకళ, పెనుకుల యాదగిరి, గొంది సుధాకర్ రెడ్డి, పీఈటీ, పి. వెంకటెష్ ఆర్ట్ టీచర్, వేంకటేశ్వర్లు, సంపంగి సదయ్య, సిఆర్పి బాపు రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంతర్‌జిల్లా నేరస్తుడు పున్నేం రాజు అరెస్ట్: 11 కేసుల్లో 108 గ్రాముల

# బంగారం జప్తు చేసిన పోలీసులు

**మహబూబాబాద్ మార్చి 15, నవభూమి:** మహబూబాబాద్ జిల్లా పోలీసులు అంతర జిల్లా నేరస్తుడైన పున్నేం రాజును అరెస్ట్ చేసి వివిధ జిల్లాల్లో 11 దొంగతనాల కేసులకు సంబంధించిన 108 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కురవి ప్రాంతంలో పెట్రోలింగ్ సమయంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ హతిరం నేతృత్వంలోని బృందం సబ్-ఇన్‌స్పెక్టర్లు తాహెర్ బాబా గోపి, కురవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంధ్రాతి సతీష్‌లు ఈ అరెస్ట్‌ను నమోదు చేశారు. మహబూబాబాద్ డీఎస్పీ ఎన్ తిరుపతి రావు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 1:00 గంట సమయంలో కురవి బస్టాండ్ సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు పూన్నేం రాజు కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన 35 ఏళ్ల వ్యక్తి ముత్తయ్య కుమారుడని తెలిసింది. రాజు పగటిపూట ఇళ్లలో దొంగతనాలు చేసే నేరస్తుడిగా గుర్తించ బడ్డాడు. విచారణలో రాజు జులై 2024 నుంచి మార్చి 2025 వరకు వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. అవి కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో తేజవత్ తండా కంచర్లగూడెంలో 1 కేసు కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ఖమ్మం జిల్లాలో 5 దొంగతనాలు కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ఖమ్మం జిల్లాలో 3 దొంగతనాలు టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2 దొంగతనాలు. మొత్తం 11 దొంగతనాలకు సంబంధించి 11 కేసులను ఒప్పుకున్న రాజు నుంచి 108 గ్రాముల బంగారం జప్తు చేయబడింది.ఈ కేసును ఛేదించి అంతర్‌జిల్లా నేరస్తుడిని పట్టుకున్న సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ హతిరాం, ఎస్ఐ తాహెర్ బాబా, ఎస్ఐ గంధ్రాతి సతీష్, ఎస్ఐ గోపీ, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ , డీఎస్పీ తిరుపతి రావు అభినందించారు. వారు సిబ్బందికి ప్రత్యేక రివార్డులు ప్రకటించారు.రాజు మరిన్ని దొంగతనాల్లో పాల్గొన్నాడా అనే కోణంలో తదుపరి విచారణ జరుగుతోంది.



# ముఖ్యమంత్రి పర్యటన బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జనగామ నవభూమి ప్రతినిధి మార్చి 15** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ పర్యటన బహిరంగ సభ ఏర్పాట్లును పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఈసందర్భంగా పర్యటనకు సంబంధించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఘనపూర్ (స్టేషన్)శాసనసభ్యులు కడియం శ్రీహరి, హైదరాబాదు నుంచి టీఎస్-ఎస్పీడీసీఎల్, సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సీఎంఓ భద్రతా బృందాలు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈమేరకు జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా డీఆర్డీఏ ఆధ్వర్యంలో పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్స్టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాళ్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, విజయ డెయిరీ, ఉద్యాన వన శాఖ స్టాళ్లతో కలిపి మొత్తం ఆరు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరామహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు బస్సుల పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు వెల్లడించారు.ఈకార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**పాలకుర్తి నవభూమి మార్చి 15** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెరగ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్ గా పని చేయుచున్న రోడ్డ ఎల్లమ్మ భర్త రాములు ఇటీవల మరణించగా, మృతుని స్నేహితుడు దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ గా పనిచేయుచున్నా సూర్య ప్రకాష్ 5వేల నగదును మృతుని భార్య ఎల్లమ్మ కి శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, మహాత్మ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంట రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, గిరిధర్, గూడూరు కాంప్లెక్స్ ఎచ్ ఎమ్ శైలజ, పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.గంట రవీందర్ మాట్లాడుతూ.. సూర్య ప్రకాష్ ఇలాంటి సేవ కార్యక్రమాలలో ముందు ఉంటారని కొనియాడారు.ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు సూర్యప్రకాష్ ని అభినందిచారు.



# బాధిత కుటుంబాలకు బియ్యం నూనె పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి15 (నవభూమి):** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ చందు పాషా కుమారుడు ఎండీ నజీర్(9 సంవత్సరాల) ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు చెన్నబోయిన యాకయ్య, ఎండీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

### బియ్యం నూనేల పంపిణీ




**రాయపర్తి మార్చి 15 (నవభూమి)** రాయపర్తి మండలం దుబ్బ తండగ్రామంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు దేదావత్ తర్యా ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ ఇంచార్జి పరుపాటి రవీందర్ రెడ్డి, ఎండీ యూసఫ్ స్థానిక నాయకులు అయిన స్థానిక మాజీ సర్పంచ్ దేదావత్ వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్ పార్టీ ముఖ్య నాయకులు దేదావత్ రవి, మేగ్య నాయక్, విజయ్, హరి, దేదావత్ రామ్ చందర్, ఉపేందర్, డంగి శ్రీను, డంగి సాయిరాం, మంగీలాల్,పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యశస్విని రెడ్డి ,ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి మార్చి 15(నవభూమి):**రాయపర్తి మండలం సన్నూరు, శివారాంపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు చెందిన రాజు-సంధ్యల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. తొర్రూరు రెడ్డి గార్డెన్లో జరిగిన ఈ వేడుకకు పలువురు రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ంవారి వెంట నియోజకవర్గంలోని ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాపాయ స్థితిలో ఉన్న జాడి సడవలి అనే రైతును ఆదుకోండి




**మహాముత్తారం మార్చి15 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన జాడి సడవలి నిరుపేద వ్యవసాయ కూలీ రైతు, చేను దగ్గర వ్యవసాయ పని చేస్తుండగా అక్కడికక్కడే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి కిందపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాద్ సిటీ న్యూరో హాస్పిటల్ కి తీసుకెళ్లారు, ప్రస్తుతం ఆయన హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడు. జాడి సడవలికి ముగ్గురు ఆడపిల్లలు కలరు, ముగ్గురు ఆడపిల్లల చదువులను కొనసాగిస్తూ కూలి నాలి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అతని ఆరోగ్యం బాగుపడడానికి హాస్పిటల్లో దాదాపు 10 లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు అన్నారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. తమ యందు దయతలచి దాతలు ముందుకొచ్చి ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న తమ తండ్రిని బ్రతికించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు బాధతో వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు సహాయం చేయదలుచుకుంటే తమ కూతురు జాడి రాజమణి సెల్ నం. 8186993554 కు ఫోన్ పే/గూగుల్ పే చేసి సహకరించాలని కుటుంబ సభ్యులు మీ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

# మహిళ ఆత్మహత్య

**దౌల్తాబాద్-నవభూమి:** కుటుంబ కలహాలతో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ రవిగౌడ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన వెంకటప్పకు 15 సంవత్సరాల కిందట కర్ణాటక రాష్ట్రం సేడం తాలూకా రెబ్బన్‌పల్లికి చెందిన లక్ష్మి(32)తో వివాహం జరిగింది. కొంత కాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు జరుగుతుండేవి. శనివారం మధ్యాహ్నం భార్య లక్ష్మి తనకు మంగళసూత్రంలో వేసుకునే బంగారు గుండ్లు నారాయణపేట వెళ్లి తీసుకొద్దామని భర్తను కోరింది. ఈ విషయంలో ఇద్దరి మధ్య గొడవకు దారి తీసింది. దీంతో మనస్తాపానికి గురైన భార్య లక్ష్మి ఇంట్లోకి వెళ్లి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంటికి వెళ్లిన భర్త చూసేసరికి అప్పటికే మృతిచెందింది. మృతురాలి తండ్రి చంద్రప్ప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఫిట్స్‌తో వ్యవసాయ కూలీ మృతి

**మూడుచింతలపల్లి-నవభూమి:** ఫిట్స్‌తో ఓ వ్యవసాయ కూలీ మృతిచెందాడు. ఈ ఘటన శామీర్‌పేట్ పోలీసస్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కేశవరం గ్రామానికి చెందిన గణేష్(32) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పనినిమిత్తం కేశవరం గ్రామానికి చెందిన రాములు పొలంలో పనిచేయడానికి వెళ్లాడు. పని చేస్తుండగా ఫిట్స్ వచ్చి అకస్మాత్తుగా పడటంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందాడు.

## పదవ తరగతి పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహణ
- పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్లు నిషేధం, 144 సెక్షన్ అమలు
- పరీక్ష పత్రాల తనిఖీ సీసీ కెమెరాల పర్యవేక్షణలో
- సంబంధిత వివరాల కోసం 9492585375 నంబరుకు సంప్రదించవచ్చు





**మహబూబాబాద్ టౌన్ మార్చి15, నవభూమి :** జిల్లాలో మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 46 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8194 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వెల్లడించారు. ఇందులో 4189 మంది బాలురు, 4005 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా పొరపాట్లు చోటు చేసుకోకుండా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల సందర్భంగా ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్లు తీసుకురావడం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేశారు. అదే విధంగా మాస్ కపింగ్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పరీక్షా పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో మాత్రమే జరగాలని, ప్రతి కేంద్రంలో ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ఇన్‌స్పెక్టర్ బందోబస్తు నిర్వహించాల్సిందిగా సూచించారు. కాంపౌండ్ వాల్ లేని పరీక్ష కేంద్రాలకు తగిన రక్షణ చర్యల్లో భాగంగా బారికేడ్ల ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశా కార్యకర్తలను నియమించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా రవాణా సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష పత్రాల తనిఖీ తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరగాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు సంబంధించిన సమాచారం, హాల్ టికెట్ల డౌన్‌లోడ్ వివరాల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సంబంధిత వివరాలకు 9492585375 నంబరుకు సంప్రదించవచ్చున్నారు. ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీఓ గణేష్, డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, డిపి.ఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, మహబూబాబాద్ మరియు తొర్రూర్ మున్సిపల్ కమిషనర్లు శాంత్‌కుమార్, రవీందర్, డిపోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలు విరమించిన సైలో బంకర్ బాధితులు

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 15 :** మండల పరిధిలోని కిష్టారం గ్రామం లో సింగరేణి నిర్మించిన సైలో బంకర్ ను పూర్తి గా తొలిగించాలి అని 34 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న అంబేద్కర్ నగర్ కాలనీ, బిసి కాలనీ ప్రజలు శనివారం మధ్యాహ్నం నుంచి రిలే నిరాహార దీక్షను నిర్మించారు. త్వరలో నే జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ల నాయకత్వంలో ప్రభుత్వం తో, సింగరేణి అధికారులు తో చర్చించి అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఇచ్చిన హామీ మేరకు రిలే నిరాహార దీక్ష ను విరమిస్తున్నట్లు కిష్టారం గ్రామ ప్రజలు తెలిపారు . రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికీ డాక్టర్ దయానంద్ స్వయంగా నిమ్మరసం అందించి దీక్ష ను విరమింప చేశారు.

## పెండింగ్ బిల్లులపై ప్రభుత్వ హామీల

# అమలు ఎప్పుడు?




టి.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

**మహబూబాబాద్ మార్చి 15,నవభూమి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) మహబూబాబాద్ మండల కార్యకర్తల సమావేశం స్థానిక టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షుడు వై. యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ, మార్చి 2024 నుండి ఇప్పటివరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జి.ఐ.ఎస్, టి.ఎస్.జి.ఎల్.ఐ, జెడ్పి.జి.పి.ఎఫ్ తుది చెల్లింపులు, లీవ్ ఎన్కాష్మెంట్ బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల విషయంలో హైకోర్టును ఆశ్రయించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గెలుపొందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పెండింగ్ బిల్లులు చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం జెడ్పి.జి.పి.ఎఫ్ సెక్షన్లు మారిన తరువాత కుమార్తె వివాహం, గృహనిర్మాణం, ఆరోగ్య అవసరాల కోసం జెడ్పి.జి.పి.ఎఫ్ లోన్, పార్ట్ ఫైనల్, టి.ఎస్.జి.ఎల్.ఐ లోన్లు తీసుకోవాలని దరఖాస్తు చేసిన ఉద్యోగులకు ఇప్పటివరకు ఒక్క పైసా చెల్లించకపోవడం విచారకరమని విమర్శించారు. ఉద్యోగుల పొదుపు పై వారికి హక్కు లేకుండా చేయడం అన్యాయం అని అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల వెల్లడించిన పదివేల కోట్ల పెండింగ్ బిల్లులను మార్చి లోగా చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్, పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సైదులు పాషా, మండల కమిటీ సభ్యులు కె. పద్మావతి, బిక్షపతి, కోరె. నవీన్, జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడండి

- జనజీవన స్రవంతిలో కలవండి
- ఐజి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు
- చత్తీస్ ఘడ్ కు చెందిన 64 మంది మావోయిస్టులు లొంగుబాటు
- 64 మందికి 25 వేలు చొప్పున రూ.16 లక్షలు అందజేత
- లొంగిపోయిన మావోలకు పునరావాసం కల్పిస్తామన్న ఐజి

**కొత్తగూడెం మార్చి 15 నవభూమి ప్రతినిధి:** ఛత్తీస్ ఘడ్ కు చెందిన మావోయిస్టులు తెలంగాణలో లొంగుబాట పట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూతకు ఆకర్షితులై ఛత్తీస్గఢ్ తెలంగాణ సరిహద్దు గ్రామాలకు చెందిన 64 మంది వివిధ హొదాల్లో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న మావోయిస్టులు భద్రాద్రి పోలీసుల ఆధ్వర్యంలో మల్టీజోన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. కొత్తగూడెం హేమచంద్రపురం పోలీస్ హెడ్ కోటర్స్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను మల్టీజోన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ఏరియా కమిటీ సభ్యులు ఒకరు,పార్టీ సభ్యులు 10 మంది, ఆర్ పి సీ కమిటీ సభ్యులు 9మంది, మిలిషియా సభ్యులు 19మంది,డి ఎ కే ఎం ఎస్, 11మంది, చైతన్య నాట్య మండలికి చెందిన ఆరుగురు, జి ఆర్ డి వాళ్లు 8 మంది మొత్తం 64 మంది లొంగిపోయారు. వీరి లో 16 మంది మహిళలు, 48 పురుషులు ఐజి ఎదుట లొంగి పోయారు. వీరందరికీ



తగిన పునరావాసం కల్పిస్తామని ఐజి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. లొంగిపోయిన వారందరికీ 25 వేల చొప్పున 16 లక్షలు అందజేశారు. తెలంగాణకు చెందిన 93 మంది చత్తీస్గడ్ ఇతర రాష్ట్రాల్లో మావోయిస్టు పార్టీలో ఉన్నారని మీరంతా జనజీవన స్రవంతిలో కలవాలని ఐజి పిలుపునిచ్చారు. లొంగిపోతే తగిన పారితోషకంతో పాటు పునరావాసం కల్పిస్తామని చెప్పారు. మావోయిస్టుల వద్దకు నేరుగా చేరుకోలేం కాబట్టి వారి కుటుంబ సభ్యులను సంప్రదిస్తున్నామని పత్రికల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని జనజీవన స్రవంతిలో కలిసి భవిష్యత్తు జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు. ఈ రెండున్నర నెలల కాలంలో మొత్తం ఇప్పటివరకు 122 మంది మావోయిస్టు సభ్యులు భద్రాద్రి పోలీసుల ఎదుట తొంగిపోయారు.